హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న మండల కన్వీనర్ కాశన్న

వంగూరు, మే 20: సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని స్వేరోస్ మండల కన్వీనర్ కాశన్న పేర్కొన్నారు. మండలంలోని అన్నారంలో మంగళవారం స్వేరోస్ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్ రాజకీయాలక తీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో ఎవరికీ సంక్షేమ పథకాలు అందడం లేదని దుయ్యబట్టారు. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. స్వేరోస్ నాయకులు శివశంకర్, పరమేశ్వర్, మల్లేశ్‌ను ప్రభుత్వం అరెస్టు చేసిందని, వారిని బేషరతూగా విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు కాశీం, శివశంకర్, విష్ణు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించి పచ్చిరొట్టను వాడాలి

నాగర్‌కర్నూల్, మే 20: రైతులు తమ పంట పొలాలకు యూరియా వాడకాన్ని తగ్గించి పచ్చిరొట్టను వాడాలని శాస్త్రవేత్త డాక్టర్ చరణ్‌తేజ అన్నారు. జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో తెలకపల్లి మండలం ఆలేరులో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా వాడకం తగ్గించి పచ్చరొట్ట పైరును సంవత్సరానికి ఒక్కసారైనా అపరాలను సాగుచేయాలని తెలియజేశారు. ముఖ్యంగా సాగునీటిని ఆదాచేయడం గురించి వివరించారు. పొలం గట్ల మీద కానుగ, వేప, సుబా బుల్ లాంటి చెట్లను సాగు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు కొను గోలు చేసినప్పుడు తప్పనిసరిగ్గా రశీదులు తీసుకొని భద్ర పరచుకోవాలని సూచించారు. అదేవిధంగా అగ్రికల్చర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు భూసార పరీక్షలు, వర్మీకం పోస్టు ఎరువుల గురించి వివరించారు. కార్యక్రమంలో వైలెట్ వర్జీనియాజోయల్, సాయికావ్య, ఏఈవో రమేశ్, ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి: సీఐటీయూ

బిజినేపల్లి చౌరస్తాలో నిరసన తెలుపుతున్న కార్మికులు

బిజినేపల్లి, మే 20: కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.25 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధమ వుతున్నట్లు తెలిపారు. బడా పెట్టుబడి దారులు కార్పొరేట్ శక్తులకు లక్షలకోట్లు కార్మికవర్గ సంపదను రాయితీ రూపంలో రద్దు చేయడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు.

జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాములు, జశ్వంత్, రవీందర్, స్వామి, మైబూస్, విజయ్‌ప్రసాద్, కృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

2డే క్రికెట్ లీగ్ టోర్నీలో నాగర్‌కర్నూల్ జట్టు విజయం

నాగర్‌కర్నూల్, మే 20: హైదరా బాద్ క్రికెట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్-23 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ (హెచ్‌సీఏ) అండర్23 విభాగం లీగ్ టోర్నీ జిల్లా కేంద్రంలోని ఏబీసీ క్రికెట్ మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించారు. చివరగా వనపర్తి నాగర్‌కర్నూల్ జిల్లా జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ 23 జట్టు విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో టాస్ గెలిచి వనపర్తి వనపర్తి జట్టుకు చెందిన మహేశ్ నాయక్ 44 పరు గులు చేశాడు. నాగర్‌కర్నూల్‌కు చెందిన బౌ లర్ గగన్ నాలుగు వికెట్లు తీసుకోగా, నిరంజన్ 3 వికెట్లు తీసుకున్నాడు. మొదటి ఇన్నింగ్ బ్యాటింగ్ చేసిన నాగర్‌కర్నూల్ జట్టు 127పరు గులకు ఆలౌట్ కాగా క్యాతేశ్వర్ 33 పరుగులు చేశాడు. రాంచరణ్ 28 పరుగులు చేశాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో వనపర్తి జట్టు 64 పరు గులకు ఆలౌట్ కాగా నాగర్‌కర్నూల్‌కు చెందిన బౌలర్ నిరంజన్ 4 వికెట్లు, చైతన్యకుమార్ 2 వికెట్లు తీశారు. కాగా రెండో రోజు 75పరు గుల లక్ష్యంతో బరిలో దిగిన నాగర్‌కర్నూల్ జట్టు ఆరు వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఛేదించి విజయం సాధించారు. ఈ అండ ర్-23 లీగ్ మ్యాచ్‌లలో నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జి సతీశ్, కోచ్ అభిజిత్, జయ శంకర్, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మహ్మద్ మ న్నాన్ పాల్గొన్నారు.

భజనతో మానసిక, శారీరక ప్రశాంతత

భజనలు చేస్తున్న భజన పరులు

కల్వకుర్తి, మే 20: భజన వల్ల మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని హైదరా బాద్‌సీఎస్‌సీ కోర్టు సూపరింటెండెంట్ అంజలికుమారి అన్నారు. సోమవారం రాత్రి కల్వకుర్తి మండలంలో ఎలికట్టలో మనసేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భజన కార్యక్రమాన్ని ఆమె ప్రారం భించి మాట్లా డారు.. సామూ హికంగా భగవన్నామ స్మరణను లయబద్ధంగా గొంతు కలి పినప్పుడు మనస్సు అలౌకిక ఆనందంలో తెలియాడు తుందని చెప్పారు. కార్యక్రమంలో సామాజిక, అధ్యాత్మిక నేత నారాయణ స్వామి, రవి శంకర్, యాదిలాల్, వేణుగోపాల్, రవీందర్‌రెడ్డి, వెంకట్ డ్డి, సందీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ ప్రముఖ హోండా టూ వీలర్ ఆథరైజ్డ్ షోరూం ఎలాన్ హోండా, మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కావలెను. అర్హత : ITI. డిప్లమా, ఏదైనా డిగ్రీ . అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో నేరుగా ఆఫీస్ నందు ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించగలరు. అడ్రస్ ఎలాన్ హోండా షోరూం, ఏనుగొండ. మహబూబ్ నగర్. Cell:8498078111
NT-MBNR

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

- డీఈవో రమేశ్‌కుమార్

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

కల్వకుర్తి రూరల్, మే 20: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపా ధ్యా యులు విద్యార్థులకు మెరు గైన విద్యను అందించి విద్యాభివృద్ధికి సహకరించాలని డీఈవో రమేశ్‌కుమార్ ఉపాధ్యా యులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలకు, ఉపాధ్యా యులకు డీఆర్ డీఓ ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఎంలు, ఉపా ధ్యా యులు మారుతున్న కాలాను గుణంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా టీఎల్ఎంలను వినియోగిస్తూ విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థులలో పాఠశాల స్థాయిలోనే లీడర్‌షిప్ లక్షణాలను పెంపొందించాలన్నారు. వినూత్న తర హాలో విద్యా బోధన చేసి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులకు సూచనలు చేశారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలన్నారు.

విద్యతోపాటు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి..

వేసవి శిక్షణా శిబిరాలతో విద్యార్థులు విద్యతో పాటుగా సర్వతో ముఖా భివృద్ధి సాధించాలని డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. మంగ ళవారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో 15రోజుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను ఘనంగా స్వాగతించి బ్యాడ్జీలను అలంకరించారు. సరస్వతి మాత చిత్రపటం వద్ద పూజలు నిర్వహించి విద్యార్థులు తయారు చేసిన వివిధ ఆకృతులను, వస్తు వులను తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలతో వివిధ రంగాలలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో శంకర్‌నాయక్, ఎస్‌వో వెంకటయ్య, ఏఎంవో షర్ఫుద్దీన్, ఎఫ్ఏవో మధుసూదన్ పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చారకొండ, మే 20: నర్సరీల్లో మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నర్సరీ, పంచాయతీ రికార్డులు, ఉపాధిహామీకి సంబంధించిన ఏడు రికార్డులను ఎంపీవో వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసకాలం నాటికి నర్సరీలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని, మొక్కలు పెరుగుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రికార్డులు విధిగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి గణేశ్‌కు సూచించారు.

గణిత సామర్థ్యాలపై అవగాహన

బిజినేపల్లి, మే 20: మండలంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులకు గణిత సామర్థ్యాలపై ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్ శ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంపై రీసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించాలన్నారు. ఐదురో జులపాటు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఉపా ధ్యాయుడు అవగా హన సదస్సుని విని యోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, సుబ్బయ్య, ప్రభాకర్, నజీమాపర్వీన్, రమే శౌడ్, వెంకటేష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

తాడూరు, మే 20 : మండల కేంద్రంలోని ఐతోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. రైతులందరూ తమ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ఆధార్ కార్డుతో లింక్ ఉన్న ఫోన్ తీసుకుని రావాలని వారు కోరారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

తిమ్మాజిపేట, మే 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి భాజామైనోద్దీన్ డిమాండ్ చేశారు. మంగ ళవారం మారేపల్లిలో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. జూన్ 3న మండల మహాసభ తిమ్మాజిపేటలో నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు సన్మానం

అచ్చంపేటటౌన్, మే 20 : అచ్చంపేట పట్టణంలో తాసీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్‌ను కార్యాలయ సిబ్బంది మంగ ళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీవో మాధవి, డిప్యూటీ తాసీల్దార్ అశో క్‌కుమార్, అధికారులు దేశావత్ పట్టాభి, శివకుమార్, బలరాం, మల్లికార్జున్, ఆంజ నేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

23న విజయోత్సవ ర్యాలీ

అచ్చంపేట, మే 20 : పట్టణంలో ఈనెల 23న ఆప రేషన్ సిందూర్ విజ యోత్సవ ర్యాలీ నిర్వ హించనున్నట్లు స్థానిక నాయకులు కట్ట సుధాకర్ డ్డి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు.. పార్టీలక తీతంగా అన్ని కుల, ప్రజా సంఘాలు, మత సంఘాల సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నరేందర్‌రావు, భరత్‌ప్రసాద్, రామకృ ష్ణారెడ్డి పాల్గొన్నారు.

కుట్టుమిషన్ మంజూరు పత్రాల పంపిణీ

మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

కల్వకుర్తి, మే 20: పట్టణంలోని దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నియోజకవర్గానికి చెందిన 150మంది ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ మంజూరు పత్రాలను ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి పంపిణీ చేశారు. బాలాజీసింగ్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన నాయ కులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం

కోడేరు: మాట్లాడుతున్న ఎంఈవో భాస్కర్‌శర్మ

కోడేరు, మే 20: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలలకు చెందిన ఎల్ఎ ఫ్ఎల్, ఎస్జీటీ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో భాస్కర్‌శర్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణను మొదటిరోజు ప్రారం భించినట్లు వివరించారు. ప్రాథమిక స్థాయిలో అన్ని తరగ తుల సబ్జెక్టులకు బోధించే మెరు గైన బోధన అందించే విధంగా శిక్షణను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈ శిక్షణను విని యోగిం చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మే 20: మండల కేంద్రంలో మంగ ళవారం నుంచి ఐదు రోజుల పాటు ఉపాధ్యా యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా మొదటిరోజు ఉపా ధ్యా యులకు ఆంగ్లం, గణితం, ఈవీఎ స్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సాయిప్రకాశ్ రెడ్డి, మహేశ్ బా బు, లక్ష్మీపతి, భారతి, లోకేశ్వరి, సువర్ణ, ప్రమీల ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మే 20: విద్యార్థులలకు మెళకువలతో కూడిన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవో చంద్రుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు.. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ శ్రీనివా స్‌రెడ్డి, శోభన్ బాబు, మండల రిసోర్స్ పర్సన్స్‌రాఘవేందర్, రాజు, మౌనిక, శ్రీకాంత్ ఉన్నారు.

తిమ్మాజిపేటలో

తిమ్మాజిపేట, మే 20: మండల కేంద్రంలో ఎస్‌జీటీ ఉపా ధ్యాయులు, ఎల్ఎ ఫ్ఎం హెచ్ఎంలకు ఐదురోజుల పాటు నిర్వ హించనున్న శిక్షణను ఎంఈవో సత్యనారాయణ శెట్టి ప్రారంభించి మాట్లాడారు.. విద్యార్థులకు చక్కని విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెం చుకోవాలని సూచించారు. ఆర్‌పీలుగా జైపాల్ రెడ్డి, సుధాకర్, కార్తీ క్‌కుమార్, విజయలక్ష్మి, సుధాకర్‌గౌడ్ శిక్షణ ఇచ్చారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, మే 20: మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపా ధ్యా యులకు బోధన పద్ధ తులపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నట్లు ఎంఈవో బాలకిషన్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఎల్ఎ ఫ్ఎల్ టీచర్లు, హెచ్ఎంఎస్‌లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలి

లింగాల, మే 20 : తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యా యులు పాఠాలు బోధించాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ ఐదు రోజుపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అమ్రాబాద్‌లో ..

వెల్దండ: శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈవో చంద్రుడు

పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం ప్రజల అదృష్టం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, మే 20 : ఇందిరా సౌర గిరి జ వికాసం పథకాన్ని ఫైలెట్ ప్రాజెక్టుగా అచ్చంపేట నియోజకవర్గం ఎంపిక కావడం అచ్చంపేట ప్రజల అదృష్టమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభను విజయవంతం చేసిన అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలకు ధన్యవా దాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీశంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్‌కర్నూల్‌లో భారీగా తిరంగా ర్యాలీ

నాగర్‌కర్నూల్, మే 20: జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం తిరంగా ర్యాలీని భారీగా జన సందో హంతో నిర్వ హించారు. సిటిజన్ పర్ నేషనల్ సెక్యూరిటీ పేరు మీద ఇటీవల జరిగిన పహల్గాం ఘటనకు ప్రతీకారంగా ఆప రేషన్ సిందూర్ పేరిట భారత ఆర్మీ తన అసమాన ధైర్య సాహసాలతో పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాద మూకల స్థావరాలను విధ్వంసం చేసి విజయవంతంగా తిప్పికొట్టడంపై తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో ప్రజలు, మహిళలు, అఖిలపక్షాలు, యువత, మేధావులు, ఉద్యోగ సంఘాలు పెద్దలు పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాసీల్దార్‌కు వినతి

వెల్దండ, మే 20: బొక్కల కంపెనీ ఇక్కడ నిర్మించొద్దంటూ మండలంలోని నారాయ ఫుల్, శంకర్‌కొండతండా, తుంకిబండ తండా, పల్గు తండా గిరిజనులు తాసీల్దార్ కార్తిక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని చెర్కూర్ రెవెన్యూ పరి ధిలో నారాయణపూర్ తండా సమీపంలో 302 సర్వే నెంబర్‌లో బొక్కల కంపెనీ నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతించిందని, వెంటనే అనుమతులను వెనక్కి తీసు కోవాలని కోరారు. కంపెనీ పెడితే భూమి కలు షితమై, పంటపొలాలు కలుషితమవుతాయని, నీరు కలు షితమై, దుర్వాసనతో చుట్టు పక్కల గ్రామ ప్రజలు ప్రమాదభారినపడే అవకాశముందని వెంటనే పనులను నిలిపివేసి ఇక్కడి నుంచి తీసి శేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌నాయక్, పాండు, కిషన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

మట్టి మాఫియాను ఆపేదెవరు?

- *మండలంలో జోరుగా తరలిస్తున్న అక్రమార్కులు*
- *అధికారుల ముందే తరలివెళ్తున్నా చర్యలు శూన్యం*
- *ఫిర్యాదులు చేసినా పట్టింపు కరువు*

కోడేరు, మే 20: మండలంలో మట్టి మాఫియా విచ్చలవిడిగా చెలరేగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండల బీజేపీ అధ్య క్షుడు కాటమోని లింగన్ గౌడ్ ఆరో పించారు. మంగళవారం సోషల్ మీడియాలో మట్టి అక్రమ రవాణాకు సంబంధించిన ఫోటోలను సమాచారాన్ని బీజేపీ నాయకులు పెట్టగా అది వైరల్ అయి వివిధ గ్రూపులలో చక్కర్లు కొడుతోంది. మండలంతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, నాగులపల్లి, పసుపుల తదితర గ్రామాల్లో మట్టి అక్రమార్కులు అడ్డు అదు పులేకుండా తరలిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా గుట్టలను ఇష్టానుసారంగా తవ్వి అందులోని మట్టిని విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఉదయం మొదలు రాత్రి వరకు ఎటు చూసినా అక్రమ మట్టి మాఫియాలు అడుగడుగునా కనిపిస్తున్నా అధికారులు మాత్రం చర్యలు తీసు కోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో రోజు రోజుకు జనాబా పెరి గిపో తుండటంతో వారి అవసరాలకు అనుగుణంగా భవనాలు అలాగే వ్యవసాయ పొలాలకు మట్టిని తరలిస్తున్నారు. కోడేరు రెవెన్యూ శివారు పరి ధిలోమట్టి అక్రమ దందాలకు అడ్డు వచ్చే వారు లేక పోవడంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా మట్టి దందా కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేయాలని స్థానికులు కోరు తున్నారు.

పసపుల శివారులో రైతు పొలంలోఉన్న మట్టి

మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు

మండలంలోని వివిధ గ్రామాల్లో మైనింగ్‌శాఖ అనుమతి తీసుకొని మట్టిని తరలించాలి. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ నిబంధన ప్రకారం దరఖాస్తులు చేసుకొని అనుమతులు పొందాలని సూచించాం. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. రేపటి నుంచి గ్రామాల్లో పర్యవేక్షణ చేస్తు తనిఖీలు చేస్తాం. అనుమ తులు లేని వారిపై చర్యలు తీసుకుంటాం.

– విజయ్‌కుమార్, తాసీల్దార్, కోడేరు

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

అచ్చంపేటటౌన్, మే 20: కేరళ రాష్ట్రంలోని శబరిమలలో అచ్చంపేట మండలంలోని హజీపూర్‌కు చెందిన మహిళ విద్యుదా ఘాతానికి గురై సోమవారం రాత్రి మృతి చెందింది. అచ్చంపేట అయ్యప్పసేవా సమితి అధ్యక్షుడు కపిలవాయి మహేశ్‌చారి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి భారత మ్మ అయ్యప్పస్వా మిని దర్శించుకొన్న అనంతరం హోటల్ రూంలో విద్యు త్షాక్ గురికావడంతో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి అధ్య క్షుడు నాయిని బుచ్చిరెడ్డికి సమాచారం అందించారని తెలిపారు. వెంటనే ఆయన స్పందించి పతంతిట ప్రభుత్వ దవా ఖానకు తరలించారని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని అంబులెన్స్‌లో హజీపూర్‌కు తరలించినట్లు చెప్పారు.

రోడ్డు కిందికి దూసుకెళ్లిన లారీ

తాడూరు, మే 20: మండల కేంద్ర సమీపంలో మంగళవారం ఉదయం 11గంటల సమయంలో కల్వకుర్తి నుంచి నాగర్‌క ర్నూల్ వైపు వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు డ్రైవర్ నిద్ర మత్తులో జారుకోవడంతో లారీరోడ్డు దిగి వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లింది. దాదా పోడ్డు నుంచి వందమీటర్ల దూరం వరకు రోడ్డు పక్కన ఉన్న చెట్లను విర గ్గొట్టుకుని దూసుకుపో యింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెద్దకొత్తపల్లి, మే 20: మండలంలోని సాతాపూర్ గ్రామ సమీపంలోని చెరువు సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సాతాపూర్‌కు చెందిన బాలచంద్రయ్య తన బైక్‌లో పెట్రోల్ వేయించుకునేందుకు పెట్రోల్ పంప్ వద్దకు వెళ్తుండగా వనపర్తి జిల్లా రేవల్లికి చెందిన గర్తుతెలియని వ్యక్తి నాగర్ కర్నూల్ వైపు వెళ్తుండగా రెండు బైక్‌లు ఢీకొట్టుకోవడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఫాం హౌస్